తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

సోమవారం
8 సెప్టెంబర్ 2025

పేజీలు : 08




# కార్మికుడి మృతిపై కేటీఆర్ ఆరా!



- ఫోన్‌లో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్
- అందోళన చెందవద్దు ఆదుకుంటామని హామీ..
- పిల్లల పేర్లపై డబ్బులు జమ చేస్తామని భరోసా..
- గతంలో జీతాల ఇబ్బందులు లేవని తెలిపిన మృతుని తల్లి...

**ములుగు బ్యూరో,సెప్టెంబర్07(జనం సాక్షి):** ములుగు మున్సిపాలిటీలో పనిచేస్తూ పెండింగ్ వేతనం రాకపోవడంతో కార్మికుడు మైదం మహేశ్ పురుగుల మందు తాగి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. కార్మికుడి మృతిపై బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరా తీశారు.ఈ మేరకు రెడ్‌కో మాజీ చైర్మన్ వై సతీశ్‌రెడ్డి కేటీఆర్ ఆదేశాల మేరకు ఆదివారం మాధవరావుపల్లి లోని మృతుని ఇంటికి చేరుకొని పరామర్శించారు.విషయాన్ని కేటీఆర్‌కు ఫోన్‌లో తెలియజేయగా కేటీఆర్ మృతుని తల్లితో మాట్లాడి మైదం మహేశ్ చనిపోవడానికి గల కారణాలను అడిగారు.

వార్త మెయిన్ 7లో

# రెవెన్యూతో మెరుగు!



- జీపీఓల చేరికతో బలోపేతం
- భూముల నిర్వహణ, సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక

బెల్లంపల్లి, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) : ఏ శాఖలో అయిన తగినంత సిబ్బంది ఉంటేనే ఆశాఖ పనితనం తీరు మెరుగవుతుంది. కాని గత ప్రభుత్వం ఉన్న సిబ్బందిని కుదించి, వేరే శాఖల్లోకి పంపింది. అప్పటి నుంచి రెవెన్యూలో సమస్యలే సమస్యలు. ఏపనికైనా రోజుల తరబడి పెండింగే. ఇలా ఉండేది రెవెన్యూ వ్యవస్థ. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో మళ్ళీ గ్రామ స్థాయి రెవెన్యూ వ్యవస్థను తీసుకొచ్చింది. గ్రామాల్లో నెలకొన్న రెవెన్యూ, భూ సంబంధిత సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, సంక్షేమ పథకాల ఎంపిక, విచారణ జీపీఓదే బాధ్యత కానుంది.

వార్త మెయిన్ 3లో

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో (ప్రతిభకు పట్టం) గురుపూజోత్సవం

**జనగామ బ్యూరో,సెప్టెంబర్ 07 (జనంసాక్షి):** ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా ఆధ్వర్యంలో స్థానిక జనగామలోని గాయత్రి గార్డెన్లో ఆట్టహాసముగా గురుపూజోత్సవం జరిగినది. దీనికి సభాధ్యక్షులుగా ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ కమిషనర్ వాణిజ్య పనులు పెద్ది వెంకటేశం హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఎవరు చేయలేని విధముగా 60 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయురాలను ఎంపిక చేసి 12 మండలాల్లో ఉన్న ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి వారికి గురుపూజోత్సవం సందర్భంగా అట్టహాసముగా సన్మానం చేయడం జరిగిందన్నారు. పెద్ది వెంకటేశం మాట్లాడుతూ జనగామ జిల్లాలో 12 మండలాలకు గాను 11 మండలాలు విజయవంతంగా ఎలక్షన్లు చేసి 1200 మంది సభ్యత్వంలో ఉన్న జిల్లాను 2700 సభ్యత్వాలు



చేపించిన ఘనత ప్రమోద్ కుమార్ దేనని వీరికి సహకరించిన టీమ్ మెంబర్లు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య ఫర్టిలైజర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పజ్జూరి గోపయ్య, రైస్ మిల్లర్ అధ్యక్షులు పజ్జూరి జయహరి, వరంగల్ నుండి గట్టు రత్న ప్రసాద్, కోశాధికారి బెజగం బిక్షపతి, మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాద%శీ%శెట్టి వరూధిని, ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి అనూజ, కోశాధికారి తమ్మి స్రవంతి, యూత్ జిల్లా అధ్యక్షులు గజ్జి సంతోష్ కుమార్, వాసవి సేవాదలు అధ్యక్షులు నాగమల్ల సోమయ్య, రీజియన్ చైర్మన్ పడకంటి రవీందర్, జోన్ చైర్మన్లు కురేళ్ళ వేదకుమారు, గందె సోమన్న, మాశెట్టి వేణుగోపాలు, 12 మండలాల అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే పూజలు

కాళేశ్వరం, సెప్టెంబర్ 08 (జనంసాక్షి) : భూపాలపల్లి జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం త్రివేణి సంగమంలో చంద్రగ్రహణం సందర్భం గా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పూజలు జరిపారు. గ్రహణం సందర్భంగా పవిత్ర త్రివేణి సంగమం లో సరస్వతి పుష్కర ఘాట్ లో పట్టుడు స్నానం , విడుపు స్నానం చేసి పూజలు, జపాలు చేసి బ్రాహ్మణులకు దానం ఇచ్చారు.

## జాతీయ మాల మహానాడు మంథని నియోజకవర్గం ఇంచార్జ్ గా కందుగుల రాజన్న



**మహాముత్తారం సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** జాతీయ మాల మానాడు మంథని నియోజక వర్గం ఇన్చార్జిగా నియమితుల య్యారు. ఆదివారంజాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ ఆదేశాల మేరకు కాటారం మండలం చెందిన కందుగుల రాజన్నను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నియోజకవర్గం ఇంచార్జ్‌గా ప్రకటించారు. నూతనంగా నియమితులైన నియోజకవర్గం ఇంచార్జ్ కందుగుల రాజన్నకు బి.ఆర్ అంబేద్కర్ మాల మహానాడు కమ్యూనిటీ హాల్ యందు రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బాణయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు అప్పాల పోచమల్లయ్య,టీం అధ్యక్షులు నూకల శంకర్, మండల అధ్యక్షులు జంజర్ల రాజు, ఎరుకల ప్రవీణ్, బండి రాజయ్య, కొవ్వూరి రాజలింగు, కొవ్వూరి వేణు ప్రసాద్, ,పసుల పోచయ్య,బొడ్డేల్లా రవి,ఆర్ల జ్ఞాని, డికొండ లక్ష్మణ్, ఆర్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోండి



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 7, (జనంసాక్షి)**వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా వ్యవసాయ పని ముట్లకు దరఖాస్తు చేసుకోవాలని బెల్లంపల్లి ఏడిఏ రాజనరేందర్ కోరారు. ఎస్ఎంఏఎం పథకం ద్వారా 40 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లను అందిస్తున్నట్లు ఆయన వివరించారు. బ్యాటరీ స్ప్రేయర్లు బెల్లంపల్లి మండలానికి 87, కాసిపేట మండలానికి 84, తాండూర్ మండలానికి 121యూనిట్లు. పవర్ స్ప్రేయర్లు బెల్లంపల్లి మండలానికి 15, కాసిపేట మండలానికి 15, తాండూర్ మండలానికి 21 యూనిట్లు. రోట వేటర్లు బెల్లంపల్లి మండలానికి 6, కాసిపేట మండలానికి 5, తాండూర్ మండలానికి 8 యూనిట్లు. సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ బెల్లంపల్లి 1, కాసిపేట 1, తాండూర్ 1 యూనిట్. కల్టివేటర్స్/ ఎంబీ ప్లవ్ / కేజ్ వీల్స్ / డిస్క్ హారో / ఆటో ఫేడ్లర్ బెల్లంపల్లి 5, కాసిపేట 5, తాండూర్ 7 యూనిట్లు. బండ్ ఫార్మర్ బెల్లంపల్లి 1, కాసిపేట 1 యూనిట్. పవర్ వీడర్స్ బెల్లంపల్లి 1, కాసిపేట 1, తాండూర్ 1 యూనిట్. బ్రష్ కట్టర్స్ బెల్లంపల్లి 1, కాసిపేట 1, తాండూర్ 1 యూనిట్. పవర్ టిల్లర్లు బెల్లంపల్లి 1, తాండూర్ 1 యూనిట్ మంజూరు అయ్యాయని వివరించారు. వ్యవసాయ పనిముట్లు కావాల్సిన రైతులు ఈనెల 12 లోపు సంబంధిత వ్యవసాయ అధికారికి దరఖాస్తులు సమర్పించాలన్నారు. మరింత సమాచారం కోసం స్థానిక ఏఈఓను గాని, ఏఓను గాని సంప్రదించాలన్నారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 7, (జనంసాక్షి)**బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చిత్రపటానికి ఆదివారం బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం గంగారాం, కొత్తూరు, చిన్న వెంకటాపూర్ గ్రామాల ప్రజలు పాలాభిషేకం చేశారు. గంగారాం మత్తడిపై 3 కోట్ల 15 లక్షల ఐటీడీఏ నిధులతో బ్రిడ్జి, బీటి రోడ్డు మంజూరు చేయడంతో కృతజ్ఞతగా ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ గంగారాం గ్రామ కమిటీ అధ్యక్షుడు జాడి రాజ్ కుమార్ మాట్లాడుతూ దశాబ్దాల కల నెరవేర్చిన ఎమ్మెల్యే ప్రజా సేవకుడని కొనియాడారు. బ్రిడ్జి రోడ్ల నిర్మాణం లేక ప్రజలు, విద్యార్థులు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ప్రస్తుతం కల నెరవేరనుందని ఆనందం వ్యక్తం చేశారు. సమస్యలను చెప్పిన వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేసే నాయకుడు గడ్డం వినోద్ అన్నారు. ఆయన సహకారంతో మంజూరైన బ్రిడ్జి రోడ్ల నిర్మాణం బావితరాలకు గుర్తుంటుందన్నారు. డబ్బు మూటలు, ధనదాహం అన్న వారికి ఈ బ్రిడ్జి నిర్మాణం ఒక చెంప పెట్టని ఎద్దవా చేశారు. సేవ చేసే నాయకుడిని ప్రజలు మనస్సులో పెట్టుకున్నారని అన్నారు. బ్రిడ్జి నిర్మాణ మంజూరుకు అహర్నిశలు శ్రమించి అపర భగీరధుడిలా పట్టుదలతో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజ్ కుమార్ కష్టపడ్డారని బ్రిడ్జి మంజూరుకు ఎంతో కృషి చేశారని ఆయా గ్రామాల ప్రజలు ప్రసంశిస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జలంపల్లి భీష్మయ్య, తిరుమలేషు, శ్రీరాముల దేవేందర్, ఉయ్యాల లింగయ్య, స్వామి రెడ్డి, రచ్చపల్లి స్వామి, సెగ్గెం బానేశ్, ఓరేం అంకయ్య, లింగంపల్లి అంకయ్య, చల్ల స్వామి రెడ్డి, రాజేష్, శేఖర్, ప్రశాంత్, రాజేందర్, కస్తూరి పోశం, దుర్కి పోశం, ఎల్లయ్య, కలాలి బాపు, సెగ్గెం శివ ప్రసాద్, రాఘవులు, నారాయణ, నల్లి తిరుపతి, ప్రశాంత్, రాజు, రాకేష్, రావుల అంకు, కస్తూరి రమ, పొలాస శంకరమ్మ, పవిత్ర, పొలాస భారతి, మానుగు రాజేశ్వరి, కడారి లక్ష్మి, పోసు, దేవక్క, సెగ్గెం రాజు, రచ్చపల్లి మల్లక్క, ఆకుదారి రాజక్క తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ ర్యాలీ



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 7, (జనంసాక్షి)** బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం ముస్లిం సోదరులు ఘన ంగా ఈద్ మీలాద్ ఉన్ నబీ ర్యాలీ నిర్వహించారు. భక్తి శ్రద్దలతో ఈద్ మీలాద్ ఉన్ నబీ సల్ల ల్లాహు అలైహి వ సల్లాం 1500 సంవత్సరాల జన్మదినం సందర్భంగా ర్యాలీ చేపట్టారు. బెల్లం పల్లి పట్టణంలోని ఈద్గా మైదానం అశోక్ నగర్ నుంచి రాంనగర్ మీదుగా పాత బస్టాండ్ బజార్ ఏరియా మీదుగా ర్యాలీ నిర్వహించారు. భక్తి శ్రద్దలతో సాగిన ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాస రావు, బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్ ను ముస్లిం మైనార్టీ నాయకులు సన్మానించారు. ఈకార్యక్రమంలో జామ మస్జీద్ ఇమామ్ ముఫ్తీ సాదిక్ ఉల్ ఇస్లాం, రజా మస్జీద్ ఇమామ్ యూనుస్ రజా అంజాది, బిలాల్ మస్జీద్ ఇమామ్ అన్వర్ ఉల్ హాక్, గౌస్ ఉల్ వర మస్జీద్ ఇమామ్ అబ్దుల్ బారి, తాజ్ ఉల్ వర మస్జీద్ ఇమామ్ అశ్రాఫ్ రజా, మత పెద్దలు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు ఛలో హన్మకొండ కలెక్టరేట్ ముట్టడి



**భీమదేరుపల్లి సెప్టెంబర్: 07(జనం సాక్షి)**వికలాంగులు, చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచాలనే డిమాండ్‌తో రేపు (సెప్టెంబర్ 8, సోమవారం) హన్మకొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడికి పలు సంఘాలు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి ముట్టడిస్తామని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ఆదివారం ఆయన మాట్లాడుతూ వికలాంగుల హక్కుల కోసం 2007లో విహెచ్‌పిఎస్,స్థాపించిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో అప్పటి నుంచి సాగిన ఉద్యమాల ఫలితంగానే అప్పట్లో 200 రూపాయలే ఉన్న పెన్షన్ నేటికి 4000 వరకు పెరిగిందని అయనగుర్తు చేశారు.ఇక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలక్షన్ల సందర్భంగా బహిరంగ సభలోవికలాంగుల చేయూత పెన్షన్‌ను 4000 నుంచి 6000 రూపాయలకు వృద్దులు, వితంతువులు,ఒంటరి మహిళలు,చేనేత,బీడీ కార్మికుల పెన్షన్‌ను 2000 నుంచి 4000 రూపాయలకు పెంచుతామని ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు.గత రెండు నెలలుగా మంద కృష్ణ మాదిగారాష్ట్ర వ్యాప్తంగా వందకు పైగా సభలతో పోరాటం కొనసాగుతున్న నేపథ్యంలో,రేపటి కలెక్టరేట్ ముట్టడి ద్వారా ప్రభుత్వం తక్షణమే హామీలు నెరవేర్చాలని పలు సంఘాలు ద్వారా కలెక్టరేట్ ను ముట్టడిస్తున్నామని తెలిపారు. అందువల్ల జిల్లాలోని వికలాంగులు, వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు,కళ్ళుగీత, చేనేత,బీడీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయన పిలుపునిచ్చారు.



## ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్ఐ విటల్

**పరకాల, సెప్టెంబర్ 7 (జనం సాక్షి):**హైదరాబాదులో ఈనెల 19, 20, 21 తేదీలలో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్పో ఫోటోల పోస్టర్ ను పరకాల ఎస్ఐ విటల్ ఆవిష్కరించారు. హైదరాబాదులోని హైటెక్స్ కన్వెన్షన్ హాల్లో మూడు రోజులపాటు నిర్వహించే అధునాతన టెక్నాలజీ ఫోటోలు, వీడియోలకు సంబంధించి ఎక్స్పో నిర్వహించనున్నారు. ఫోటోగ్రాఫర్ల కోసం వర్క్ షాప్ లు సాంకేతికత ప్రత్యేక డెమోలు ఉండనున్నాయి. ఫోటోగ్రఫీ రంగం అభివృద్ధికి తోడ్పడేలా ప్రతి ఫోటోగ్రాఫర్ ఎక్స్పోలో తప్పనిసరిగా పాల్గొనాలని ఫోటోగ్రాఫర్ల సంఘం కోరింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్బాడి రవీందర్ రెడ్డి, కార్యదర్శి ఆకుల శ్రీధర్, పరకాల పట్టణ అధ్యక్షుడు ఆర్పీ చందర్, రూరల్ అధ్యక్షుడు కనుకుంట్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శి బండారి గిరి ప్రసాద్, రమేష్, ఉపాధ్యక్షులు రాజు, సుధీర్ కోశాధికారి గూడెల్లి శివ కుమార్, సుధాకర్, నారాయణ, వెంకటేష్, ప్రభాకర్, సుమన్, రాజేందర్, సాయి,రాజు, చిరంజీవి పాల్గొన్నారు.

## మహదేవపూర్ లో మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

**మహదేవపూర్:సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** మహదేవపూర్ మండల కేంద్రంలో మదిన మంచిది కమిటీ అధ్యక్షులతో పాటు ముస్లిం పెద్దలు మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.ప్రవక్త జన్మదినాని పురస్కరించుకొని మిలాద్ కార్యక్రమం తో పాటు శాంతి ర్యాలీని మహదేవపూర్ లో మదిన మజిద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. శాంతి ర్యాలీ ప్రారంభానికి హాజరైన ముఖ్య అతిథిదులు గ్రంధాలయ చైర్మన్, సింగల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి. మహమ్మద్ ప్రవక్త చెప్పిన మార్గంలో మానవజాతి వారి సందేశం సన్మార్గం అవుతుందని. అలాగే మానవుల మధ్య కేవలం ప్రేమను పేంచడం ముందుకు సాగాలని ప్రతి మానవుడు సోదరా భావం ఆత్మీయతగా మేలుగడమే ప్రవక్త లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కం అశోక్ . మైనార్టీ సెల్ అధ్యక్షులు అస్రార్ ఖురేషి. పలు పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు. కుల సంఘాల నాయకులు. ముస్లిం పెద్దలు ఎండి అయాజ్. ఏండి ఎజాజ్ . డాక్టర్ హాబీస్ .మాజీ ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్. పాల్గొ న్నారు. మదీనా మస్జీద్ కమిటీ అధ్యక్షుడు ముజాహిద్ ఖాన్, కమిటీసభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**పరకాల, సెప్టెంబర్ 7 (జనం సాక్షి):**పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో ఆదివారం రోజున లయన్స్ క్లబ్ హనుమకొండ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సురక్ష సేవా సమితి ఆధ్వర్యంలో అజర హాస్పిటల్ డాక్టర్లు గ్రామంలోని ప్రజలకు కంటి, చెస్ట్, ఆర్థోపెడిక్ డాక్టర్లు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ హన్మకొండ లక్ష 40 వేల విలువగల మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ సురేష్, సమర్థ రెడ్డి, వరుణ్, సామల ప్రవీణ్, కంది ప్రశాంత్ రెడ్డి, పావని రెడ్డి, కోడల నాగరాజు, సత్య కిరణ్, లయన్స్ క్లబ్ హనుమకొండ అధ్యక్షుడు టి. రమేష్ బాబు, మెంబర్స్ సామల ప్రభాకర్, రాజశేఖర్, లక్ష్మి నారాయణ, విశ్వేశ్వర్, నరసింహం పాల్గొన్నారు.

## అడవిపంది మాంసం పట్టుకున్న అధికారులు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 7, (జనంసాక్షి)** బెల్ల ంపల్లి మండలం చర్ల పల్లి గ్రామంలో ఆది వారం అటవీ అధికా రులు అడవిపంది మాంసం పట్టుకొని కేసు నమోదు చేశారు. బెల్లంపల్లి రేంజర్ పూర్ణచందర్ తెలిపిన వివరాల ప్రకారం బెల్లంపల్లి మండలం చర్లపల్లి గ్రామంలో అడవిపందిని హతమార్చి మాంసం అమ్ముతున్నారనే సమాచారం మేరకు గ్రామంలో తనిఖీలు చేపట్టగా హేమంత్, ప్రవీణ్, వి కిరణ్, జి కిరణ్, అరుణ్ అనే వ్యక్తుల వద్ద అడవిపంది మాసం లభ్యం అయిందని తెలిపారు. వీరిపై వన్య ప్రాణుల రక్షణ చట్టం కింద కేసు నమోదు చేసినట్టు రేంజర్ వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్య ప్రాణులను వేటాడటం నేరమని, వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతె కర్ణాకర్ రెడ్డి

**గణపురం ,సెప్టెంబర్ 07(జనం సాక్షి ):**మండల కేంద్రానికి చెందిన బొట్లపాటి నాగేశ్వర్ రావు తిరుపతమ్మ గారి మనువ రాలు ఆద్య మొదటి జన్మదిన వేడుకలో ఆదివారంపాల్గొని ఆశీర్వదించిన బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజి పిఏసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కసిరెడ్డి వెంకట రమణ రెడ్డి, జిల్లా యూత్ నాయకుడు గాజర్ల చింటూ గౌడ్, ఎస్.కె వాజిద్,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల మీద సుప్రీంకోర్టులో వేసిన కేసును వెంటనే ఎత్తివేయాలి

**నర్సంపేట సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** నర్సంపేట లోని అంబేద్కర్ సెంటర్ నుంచి ర్యాలీగా వచ్చి ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో లంబాడీల ఆత్మగౌరవసభ నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి ప్రొఫెసర్ సీతారాం నాయక్. మరియు తేజావత్ వాసు నాయక్. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారు మాట్లాడుతూ .కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు. మరియు సోయం బాబూరావు. లంబాడి కోయ గుండోల మధ్య చిచ్చుపెట్టి జాతి ఆత్మ గౌరవం దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారు అన్నారు ఏకంగా లంబాడీలు బంజారా లు సుగాలీలు వీరు ఎస్టీలు కారు అని చెప్పి తెలంగాణ హైకోర్టులో అప్పిలు వేశారు తెలంగాణ హైకోర్టులో కొట్టివేయబడినది తెలిపారు తిరిగి సుప్రీంకో ర్టులో కేసు వేయడం జరిగింది వెంటనే స్పందించిన సుప్రీంకోర్టు ఆయా తెలుగు రాష్ట్రాలకు నోటీసులు జారీ చేయడం జరిగింది. అన్నారు అందుకనే తెలంగాణ రాష్ట్రంలో లంబాడీలకు ప్రమాదం పొంచి ఉన్నది ఇట్టి విషయంపై లంబాడీలు బంజారాలు సుగాలీలు పిలువబడే మనం నడుం బిగించవలసిన సమయం ఆసన్నమైనది మనం మేలుకోకపోతే రాబోయే భవిష్యత్ తరాలకు ప్రమాదం పొంచి ఉంది. అందుకని గోండు, కోయ లంబాడి కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయంగా ఎదగాలని దురుద్దేశంతో భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు. అది లాబాద్ నుంచి కాంగ్రెస్ నాయకుడు సోయం బాబురావు .కుట్ర చేస్తు న్నారు పేర్కొన్నారు. వాస్తవంగా భారత రాజ్యాంగం ఆర్టికల్ 342 సవం'ణ ప్రకారం జీవో ఎంఎస్ నెంబర్ 149 మే 3 1978లో భారత పార్లమె ంట్లో చట్టం ద్వారా తెలంగాణ




రాష్ట్రంలో ఎస్టీలుగా చేర్పించారు గుర్తిం చబడ్డాం దీనిని రాజకీయ స్వలాభం కోసం కాంగ్రెస్ పార్టీకి చెందిన టువంటి ఇద్దరు నాయకులు పనిగట్టుకుని లంబాడి జాతి ఆత్మ గౌరవం దెబ్బతీసే విధంగా వీళ్ళు దొంగతనంగా చేర్చబడ్డారు వీళ్ళు ఓబీసీలు అని తప్పుడు ప్రకటనలు చేస్తున్నారు గ్రహించవల సిన అవసరం ఏర్పడ్డది. అందుకని పై విషయాలన్నిటినీ తిప్పి కొట్టడం కోసం మేము భారత రాజ్యాంగబద్ధమే భారత పార్లమెంట్లో చట్టం ద్వారానే ఎస్టీలుగా గుర్తించబడినం అనే విషయాన్ని గ్రహించాలి అన్నారు . తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . వెంటనే స్పందించి వీరిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం వారు అన్నారు.. ఈ సమావేశంలో డాక్టర్ ఉదయ్ సింగ్, డాక్టర్ మనోజ్ లాల్, బానోత్ సారంగపాణి . జాటోతు చేతిరామ్, డాక్టర్ రాజ్ కుమార్, గొల్య . రమేష్ నాయక్. శంకర్ , లక్ష్మణ్. కొజ్జా . జగన్. వీరన్న. పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్‌లో నర్సంపేట లాయర్ . వీరేశం



**నర్సంపేట సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :** నర్సంపేట పట్టణానికి చెందిన కందిగట్ల వీరేశం. లాయర్ ఆల్ ఇండియా లాయర్ యూనియన్ లో ఏఐఎల్ యు జాతీయ వర్క్ షాప్ సమావేశాలు పాల్గొన్నారు. అని ఆయన విలేక రులకు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో నీ ఇండోర్ లో 6-7తేదీ లో జరుగుతున్న సమావేశంలో ప్రతినిధిగా వరంగల్ జిల్లా నర్స ంపేట కు చెందిన అవకాశం కల్పించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ రాజేంద్రనాదు , ఏఐఎల్‌యు జాతీయ ఉపాధ్యక్షులు తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ . సత్యనారాయణగా , జాతీయ కౌన్సిల్ మెంబర్ ఎన్నంశెట్టి. వేణుగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మండలస్థాయి నూతన మహిళ కమిటీ ఎన్నిక

- మహిళా మండలశాఖ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా శానం నిర్మల, చింత చంద్రావతి

**మంగపేట సెప్టెంబర్ 07(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఆదేశాల మేరకు ఆదివారం మండలస్థాయి మహిళ విభాగం నూతన కమిటీని జిల్లా మహిళా అధ్యక్షురాలు మద్దెల నాగమణి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ భవన్ కార్యాలయంలో రాష్ట్ర జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మహిళ కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశాన్ని మద్దాలి నాగమణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి, ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గీకూరీ భాగ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు కటుకూరి రాధిక లు హాజరయ్యారు. అనంతరం వారు కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం నూతన మండలస్థాయి కమిటీని ఎన్నుకున్నారు. మండల స్థాయి మహిళ అధ్యక్షురాలుగా శానం నిర్మల, ప్రధాన కార్యదర్శిగా చింత చంద్రావతి లను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి మాట్లాడుతూ కాంగ్రె స్ ప్రభుత్వం ఏర్పాటులో మహిళా కార్యకర్తల కృషి మరువలేనిదని మహిళలు అన్ని రంగాల్లో ముందుకు కొనసాగాలని అలాగే కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగంలో పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్న వారికి తప్పకుండా



మంచి పదవులు దక్కుతాయని వారన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మహిళ మండల అధ్యక్షురాలు శానం నిర్మల మాట్లాడుతూ మండలస్థాయి మళ్ళీ మహిళా అధ్యక్షురాలుగా మరోమారు తనపై నమ్మకంతో మండలస్థాయి మహిళా అధ్యక్షురాలుగా అవకాశం కల్పించిన రాష్ట్ర, జిల్లా మహిళా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, అయ్యోరి యానయ్య, పూజరి సురేందర్, సిద్ధంశెట్టి వైకుంఠం, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, యర్రంగారి సురేష్, చింత పున్నారావు, పెద్ది నరసింహారావు, చాద మల్లయ్య, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, ధూళిపాల బాలకృష్ణ, పిఎసిఎస్ డైరెక్టర్ కొమ రం బాలయ్య, కొమరం సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించిన

- మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి వెంకటేశ్వర్ రావు



**పర్వతగిరి, సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** పర్వతగిరి మండల నారాయణపురం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు. ఆదివారం ఇ టీవల కందికట్ల ఉప్పలయ్య పశువుల కాపరి ప్రమాదవశాత్తు ఆకెరు వాగు దాటుతుండగా నీట మునిగి మరణించగా , గ్రామ పంచాయతీ సిబ్బంది కందికట్ల సమ్మయ్య, కందికట్ల సాయమ్మ అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేసినారు. గ్రామ మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఒకే నెలలో గ్రామ ంలో ముగ్గురు మరణించడం మనసు బాధగా ఉందని వారి కుటుంబాలకు తీరని లోటని ,వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. వారి వెంట బొ మ్మెర యకాంతం కందికట్ల ప్రవీణ్, గోగుల బాబు, కందికట్ల భాస్కర్, ముత్యాల రాజు, కందికట్ల రాజు, కందికట్ల మస్తాన్, గోగుల కొమురయ్యా, కందికట్ల కుమార్, కందికట్ల సందీప్ గ్రామస్తులు పాల్గొన్నారు .

# మున్నూరు కాపులు విద్యారంగంలో ముందుడాలి

- ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**నర్సంపేట సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదురుగా డాన్ బేకర్ పైన ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో.మున్నూరు కాపులు విద్యారంగంలో ముందుండాలని నర్సంపేట మున్నూరు కాపు పటేల్ పరపతి సంఘం అధ్యక్షుడు నాగిశెట్టి ప్రసాద్ అన్నారు. మున్నూరు కాపు ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యాయు లుగా ఎంపికైన మున్నూరు కాపు కులానికి శ్రీరామ్ శెట్టి రాజ్యలక్ష్మి, లక్కాకుల రమేష్ ను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగిశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులు వివిధ ఉద్యోగాలలో రాణించి రాష్ట్రానికి దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలువాల బిక్షపతి, పరాచీకపు సదానందం, గందె చంద్రమౌళి, నూకల కృష్ణమూర్తి, వాసంశెట్టి సంపత్,రావు శీలం రమేష్, గంద్రతి రమేష్, కదారి కుమారస్వామి, బండి సుధాకర్, బండారు సుమన్. సౌధ సత్యనారాయణ. గే రాజు. దేశిడి రాము. సోమ రాత్రి సోమశేఖర్. వడ్లకొండ కిషన్. గాండ్ల కుమారు. చింతకింద శ్రీనివాస్. పబ్బతి రాజేందర్. మాదాసి రవి. పాలాయ గోవర్ధన్. నా డెం సాంబయ్య. నామాల మోహన్. తదితరులు పాల్గొన్నారు.





# చంద్రగ్రహణంతో మూతపడ్డ పలు ఆలయాలు

**మంగపేట సెప్టెంబర్ 07(జనంసాక్షి):** సంపూర్ణ చంద్రగ్ర హణం సంభవించిన తరుణంలో ఆదివారం మండల వ్యాప్తం గా వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి ఆలయాలను అర్చకులు ద్వారా బంధనం చేశారు. అలాగే మండలంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి వారి గర్భాలయం, ఉప ఆలయాలను మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఆలయ కార్యనిర్వహణాధికారి రెవెల్లి మహేష్ ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజ శేఖర్ శర్మ, అర్చకులు కారంపూడి పవనాకుమారా చార్యులు ద్వార బంధనం చేశారు. స్వామివారి గర్భాలయ ద్వార బంధ నాన్ని సోమవారం సంప్రోక్షణ నిర్వహించిన అనంతరం ఉద యం 9గంటల నుండి భక్తులకు స్వామివారి దర్శనాన్ని యధా విధిగా కొనసాగించడం జరుగుతుందని వారు తెలిపారు. కార్య క్రమంలో ఆలయ సిబ్బంది సీతారాములు, పాల్గొన్నారు.

# చైర్మన్ చల్లా సంపత్ రెడ్డికి ఘనంగా సన్మానం



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 07 (జనంసాక్షి) :** మ ండలంలోని తాటికొండ గ్రామంలో గల శివాల యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలను విజ యవంతం చేసిన ఉత్సవ చైర్మన్ చల్ల సంపత్ రెడ్డిని నిర్వాహకు లు శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భం గా సంపత్ రెడ్డి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు నిర్వాహకుల, భక్తుల సహకారంతో తొమ్మిది రోజుల పాటు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్స రం కూడా గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది అన్నారు. ఉత్సవాల కు సహక రించిన దాతలకు, నిర్వాహకులకు, భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఉత్సవఖర్చులు పోను నాలుగు లక్షల రూపాయలు మిగులు చూపించినందు కుగాను చైర్మన్ సంపత్ రెడ్డిని సన్మానించడం జరిగిందని నిర్వా హకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుసుమ రమేష్, బూసిరెడ్డి మల్లారెడ్డి, గణపురం రాజేందర్, కాయితి సత్తిరెడ్డి, వేణుముద్దల సునీల్ రెడ్డి, చల్లా రాజేష్ రెడ్డి, పోకల భద్రయ్య, కుసుమ అనిల్,తాటికొండ గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో భారీగా చేరికలు

- గ్రామ పంచాయతీ పరిధిలో 50కుటుంబాలు, సుమారుగా 250మంది బీజేపీలో చేరిక
- మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్
- వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పని చేయాలి



**గూడూరు,సెప్టెంబర్ 07(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షతులై,దేశంలోనే ప్రధాన మంత్రి పాలన భేష్ అని జేజేలు కొడుతూ బీజేపీ పార్టీలో చేరుతున్నారని మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్,జిల్లా ఉపాధ్యక్షులు చెల్పూరి వెంకన్న,మేరెడ్డి సురేందర్ అన్నారు.ఆదివారం భూపతిపేట గ్రామ పంచాయతీ పరిధిలో స్థానిక ఎన్నికల నిర్వహణలో భాగంగా మండల అధ్యక్షులు రాసమల్ల వెంకటేశ్వర్లు, 13,14, బూత్ అధ్యక్షులు కోడిదెల సంపత్ అధ్యక్ష తన సమావేశం జరిగినది.ఈసమావేశానికి ముఖ్య అతిథిగా గడ్డం అశోక్,చెల్పూరి వెంకన్న,మేరెడ్డి సురేందర్ హాజరైనారు. ఈసందర్భంగా కాంగ్రెస్,బిఆర్ ఎస్,పార్టీలకు చెందిన 50కుటుంబాలు స్వచ్ఛందంగా బీజేపీ పార్టీలో చేరారు. అనంతరం వారికీ వారికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 11సంవత్సరాల ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలన చూసి,పేదల కోసం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షతులై,బీజేపీ పార్టీలో చేరుతున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచకాలను ఎండగట్టాలని,కాంగ్రెస్,బిఆర్ ఎస్,ల నుండి 50 కుటుంబాలు,సుమారుగా 250మంది భారతీయ జనతా పార్టీలో చేరడం చాలా అభినందనీయమని, పార్టీని నమ్మికోని వస్తున్న,ప్రతి కార్యకర్తకు సమూచిత స్థానం ఉంటుందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలనీ వారు పిలుపునిచ్చారు.13,14,బూత్ అధ్యక్షులు కోడిదెల సంపత్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో బీజేపీ లో ఇన్ని కుటుంబాలు స్వచ్ఛందంగా చేరడం పై వారిని అభినందిస్తూ, సంపత్ కు భవిష్యత్తులో మంచి స్థానం ఆశిస్తారని తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఇందు భారతి, మండల ప్రధాన కార్యదర్శి దారావత్ దేవేందర్ నాయక్, వాంకుడోత్ మోతిలాల్ నాయక్,జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు మల్లయ్య గౌడ్, జక్కుల రాజు, వడ్ల కొండ యాకయ్య,గుర్రం నాగేశ్వరావు,చెల్పూరి శ్రీశైలం,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శోభాయమానంగా గణేష్ శోభాయాత్ర

**– గంగమ్మ ఒడిలో కొలువుదీరిన గణనాథులు**



**ఖానాపూర్ సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** గణనాథుని నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా నిర్వహించిన గణేష్ శోభాయాత్ర శోభాయమానంగా జరిగింది. పట్టణంలోని ప్రధాన గణేష్ మండలిల నిర్వాహకులు గణేష్ విగ్రహాలను ప్రత్యేక వాహనాలలో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భాజ భజంత్రీలతో మేర తాళాలతో భక్తి శ్రద్ధలతో కొనసాగించారు. ఉత్తర వాహిని గోదావరి నది తీరం వరకు అత్యంత వైభవోపేతంగా భక్తిశ్రద్ధలతో సంస్కృతి సంప్రదాయాల మధ్య శోభయాత్ర కొనసాగింది. పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు కనువిందు చేశాయి. అలాగే శనివారం సాయంత్రం ప్రారంభమైన శోభాయాత్ర ఆదివారం మధ్యాహ్నం 12 గంటల వరకు ముగిసింది. సుమారు 18 గంటల పాటు సాగిన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శోభాయాత్ర కొ నసాగే విధంగా పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, మండలాభివృద్ధి, విద్యుత్ శాఖల తోపాటు మాజీ ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషిచేసి శోభా యాత్రను ప్రశాంత వాతావరణంలో కొనసాగేలా ప్రత్యేక చర్యలు తీసుకు న్నారు. హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని వి ద్యార్థులచే నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం శోభయాత్రకు ప్రత్యేక ఆకర్ష ణ గా నిలిచింది. శోభయాత్రను పురస్కరించుకొని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా గణేష్ శోభాయాత్ర, గణేష్ పూజలు నిర్వహించుకోవాలని సూచిం చారు. అలాగే ఎమ్మెల్యే ఉత్సవాలలో భాగంగా నృత్యం అందరినీ ఆకట్టుకున్నారు.

# అందరి సహకారంతో ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

**– స్టేషన్ ఘన్పూర్ సీఐ వేణు**



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 07 (జనంసాక్షి) :** వరంగల్ పోలీస్ కమీ షనర్, వెస్ట్ జోన్ జనగాం డిసిపి సూ చనల మేరకు స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రం తోపాటు, అన్ని గ్రామాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరి సహకారంతో ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరిగినదని స్టేషన్ ఘన్పూర్ సీఐ జి వేణు అన్నారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ వేణు మాట్లాడుతూ వినాయక నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో జరగడానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు, పోలీస్ అధి కారులకు, ఇతర శాఖల అధికారులకు, సిబ్బందికి, మీడియామిత్రులకు, వినాయక మండ ప నిర్వహకులకు, యూత్ సభ్యులకు, అన్ని మతాల రాజకీయ నాయకు లకు, తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీని బలోపేతం చేయాలి

**పాలకుర్తి, సెప్టెంబరు 07(జనంసాక్షి):** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల వరకు భారతీయ జనతా పార్టీని అన్ని గ్రామాల్లో విస్తృతం చేయాలని ఆ పార్టీ మండల సంయోజక్ వడ్లకొండ రవి అన్నారు. ఆదివారం మండలంలోని పాలకుర్తి, ఈరవెన్ను, తిర్మలగిరి, గూడూరు గ్రామాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు. కేంద్రం తీసుకువచ్చిన పథకాలకు ఆకర్షితులై బీజేపీలో చేరుతున్నారని వెల్లడించారు. ఈ సమావేశాల్లో నాయ కులు రాష్ట్ర నాయకుడు దొంగరి మహేందర్. జిల్లా కార్యదర్శి దుంపల మండల అధ్యక్షుడు ఉన్నారు.

# త్రాగునీటి శుద్ధి తప్పనిసరి



**పాలకుర్తి, సెప్టెంబర్ 07(జనంసాక్షి):**మండలంలోని రాఘవాపురం గ్రామం లో నీటి శుద్ధికారణ పథకంపై బాల వికాస ఆధ్వర్యంలో ఆదివార ం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసంస్థ మేనేజర్ మధుసూదన్రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు రాజకీయాలు, కుల మతాలకు అతీతంగా ఐక్యంగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. గ్రామానికి వాటర్ ప్లాంట్ను ఇచ్చేందుకు బాల వికాస సంస్థ బాధ్యులు అంగీకరించారని తెలిపారు. నీటి ప్లాంట్ కోసం మహిళలతో కమిటీని ఏర్పాటు చేసింది.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాల మోహన్, ఫీల్డ్ కోఆర్డినేటర్ గుడ్డేటి బాబు, మాజీ ఎంపీపీ నాగిరెడ్డి ఉన్నారు.

# ప్రహరి నిర్మాణానికి శంకుస్థాపన

**పాలకుర్తి, సెప్టెంబర్ 07(జనంసాక్షి):** మండలంలోని ఈరవెన్ను గ్రామంలో కబరస్తాన్ కు ప్రహరి నిర్మాణానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్ అధ్వర్యంలో ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా బిర్రు సోమేశ్వర్, మాజీ సర్పంచు కొంరోజు సోమన్న మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి కబరస్తాన్ కు ప్రహరి నిర్మాణానికి రూ.2 లక్షలు మంజూరి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సత్తిరెడ్డి, ముస్కు చంద్రబాబు, మహేందర్, అశోక్, కూస భాస్కర్, అనుముల కుమార్, అనంతుల వెంకటేశ్వర్లు, ముస్కు కేశవరాం, కొడిశాల బాబూ, గోరింతల ఎల్లస్వామి పాల్గొన్నారు.

# చంద్రగ్రహణం సందర్భంగా కోటగుళ్లు

## ఆలయానికి ద్వారా బంధనం



**గణపురం ,సెప్టెంబర్ 07 (జనంసాక్షి):** రాహు గ్రస్త చంద్రగ్రహణం సందర్భం గా ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు కోటగుళ్ళు ఆలయాన్ని ద్వారా బంధనం చేశారు. ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వేద పండితులు సూచనలతో ఆదివారం కుంభరాశిలో పూర్వాభాద్ర నక్షత్రం రాహు గ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా ఆలయం మూసివేశారు. గ్రహణ సమయం రాత్రి 9:57 కు ప్రారంభమై మధ్యకాలం రాత్రి 11:32 మోక్ష కాలం రాత్రి 1: 27 మొత్తం పుణ్యకాలం 3:10 కాగా తెల్లవారితే సోమవారం పూర్తి సంప్రోక్షణ అనంతరం ఆలయాన్ని తెరవడం జరుగుతుందని యధా విధిగా పూజా కార్యక్ర మాలు కొనసాగుతాయని ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు తెలిపారు.

# ఘనంగా మిలాధ్ ఉన్ నబీ వేడుకలు



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 07(జనంసాక్షి):** మిలాద్ ఉన్ నబీ వేడుకలు జామ మసీద్ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్కే1 మసీద్ ఏరియా నుండి ముస్లిం సోదరులు ద్విచక్ర వాహనాలతో పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని అల్లాను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జామ మసీద్ సదర్ షేక్ షఫీ, మహ్మద్ అబ్బాస్, మౌలానా థాబోద్దిన్, మౌలానా పర్వేజ్, సయ్యద్ అఫ్జల్ లాడెన్, మహ్మద్ ఖలిమ్, గౌస్, షేక్ రహ్మత్, జమీర్, ఇతర మత పెద్దలు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలి

- సిఐటీయు నాయకుల డిమాండ్



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 07(జనంసాక్షి):** సింగరేణిలో పని చేస్తున్న కార్మికుల సొంతింటి కళను యాజమాన్యం నెరవేర్చాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు సాంబారు వెంకటస్వామి, అల్లి రాజేందర్ మాట్లాడారు. ఈ నెల 11, 12 వ తేదీలలో సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులలో సొంతింటి కళపై కార్మికుల నుండి ఓటింగ్ నిర్వహించబడుతుందని, అలాగే 15 వ తేదీన జిఎం కార్యాలయం ఎదుట చేసే ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. యాజమాన్యం లాభాల వాటాపై స్పష్టత ఇవ్వాలని కోరుతూ, సిఐటియు యూనియన్ పై హెచ్ఎమ్మెస్ నాయకులు రియాజ్ అహ్మద్ చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో రామగిరి రామస్వామి, రమేష్, సంజీవ్, సురేష్, మల్లేష్, కుమారస్వామి, తాజుద్దీన్, శ్రీధర్ పాల్గొన్నారు.

# గణపతి లడ్డూ వేలం రూ.18 వేల 500...!

- లక్కీ డ్రాలో ముస్లిం చిన్నారికి అనుగ్రహించిన లడ్డు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 7 (జనం సాక్షి):** గణపతి లడ్డూ వేలం రూ.18 వేల 500 ధర పలికింది. మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో నవయుగ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపం వద్ద నిర్వహించిన లడ్డూ వేలంలో అదే గ్రామానికి చెందిన పడిదం అనిల్ రూ.18 వేల 500 కు దక్కిం చుకున్నాడు. అలాగే 21 రూపాయల లక్కీ డ్రాలో అదే గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ అలైన అనే ముస్లిం చిన్నారికి లడ్డు వరించింది. ఈ కార్యక్రమంలో నవయుగ యూత్ బాధ్యులు పులిశేరు రాజేందర్, పెండ్యాల నగేష్, పడిదం సునీల్, రాకేష్, పవన్, హరికృష్ణ, ఒంటరి అశోక్, కరెడ్ల శివ, పెండ్యాల త్రినేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు సోషల్ వెల్ఫేర్ గురుకుల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి

- తాగునీటి లేక తండ్లాడిన విద్యార్థులు...
- పరకాల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి

**ఆత్మకూర్, సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** ఆత్మకూర్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారంరోజు ఉదయం నుండి ఆత్మకూరు సోషల్ వెల్ఫేర్ గురుకుల/జూనియర్ కళాశాలలో పిల్లలు చదువుకునే భవిష్యత్తుకు కనీస అవసరాలు తీర్చలేక గురుకుల సిబ్బంది నిర్లక్ష్య వైఖరితో హాస్టల్లో తాగునీరు వచ్చే మోటర్ కాలిపోయిందని పిల్లలకు ఉదయం నుంచి బ్రేక్ ఫాస్ట్, భోజనం చేసిన కూడా వారు నీళ్లు లేక గొంతు ఎండుకపోయి అవస్థలు పడిన విషయం గురుకులంలో జరిగిందని, కేవలం కొందరి పిల్లల పేరెంట్స్ అక్కడికి వెళ్ళినందున వారికి బయట నుండి వాటర్ బాటిల్ తీసుకొని పిల్లలకి ఇస్తే వారి స్నేహితులకు కొందరికి సహాయం చేసినారు. పరకాల టౌన్ నుంచి వాటర్ సప్లై చేసే అంత నిర్లక్ష్య వైఖరితో గురు కుల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పట్టింపులేని పరిస్థితులో ఉన్నారని, సిబ్బంది పై తీవ్రంగా ఖండిస్తున్నామని ఉమ్మడి పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి కోరారు.



### పోరిక శ్యామల్ నాయకును పరామర్శించిన

# బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణరావు

**ములుగు,సెప్టెంబర్ 07(జనంసాక్షి):** కళాకారుడు, ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ సాంస్కృతిక కార్యదర్శి, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు,మృదు స్వభావి, సున్నిత మనస్కులు,ప్రజలలో మంచి పేరు కలిగి, ఆటపాటలతో మైమరిపించే మనసు కలిగి జిల్లా వ్యాప్తంగా కళా ప్రదర్శన గావించి కలల ద్వారా సామాజిక న్యాయం జరుగుటకు కృషిచేసిన పోరిక శ్యామల్ నాయక్ అనారోగ్యానికి గురై తన ఇంటి వద్ద చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా ఆదివారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు పరామర్శించి ఏదైనా సాయం కావాలంటే తనను ఎల్ల వేళల సంప్రదించాలని, తన సేవలు పార్టీకి, ప్రజలకు అవసరమని బీఆర్ఎస్ పార్టీ తరపున హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్, రెడ్డి, ఒజ్జల ఓదెలు (బుల్లెట్),సురేష్, కవ్వంపల్లి బాబు తదితరులున్నారు.యోగక్షేమాలు ఆరాదీసిన వారి వివరాలు లంబాడా హక్కుల పోరాట సమితి నాయకులు కుమార్ పాద్య, గుర్రంపేట మాజీ సర్పంచ్ జగన్,మధు స్వామి, గాయత్రీ మంత్ర ఉపాసకులు,రిటైర్డ్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు పాల్తియా సారయ్య, సునీల్ నాయకు లున్నారు. శ్యామల నాయక్ కళాబృందం సభ్యులు బోదానంద వనమాల,గాయని రమ్య, అర్జున్ తదితరులు పరామర్శించి త్వరగా కోలుకోవాలన్నారు .అయ్యగారు శ్రీనివాసాచారి,పాస్టర్లు జనార్ధన్, బాబురావు మహేష్, డానియల్ తదితరులు త్వరగా కోలుకోవాలని ప్రార్థన చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు జన్ను రవి, నెమలి నరసయ్య చరవానిలో సంప్రదించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారన్నారు. ప్రజాసేన రాష్ట్ర నాయకులు బొమ్మ కంటి రమేష్ వర్మ పరామర్శించి మాట్లాడుతూ ఏడుపదుల వయసులో కూడా యవ్వన పాత్రలు చేస్తూ కళా పాత్రలు చేయడం అపురూపాద్భుతం అన్నారు.వారి వెంట ప్రజాసేన పార్టీ నాయకులున్నారు. అనంతరం సిపిఐ,సిపిఎం నాయకులు జంపాల రవీందర్,రాజు లు పరామర్శించారు.జంపాల రవీందర్ మాట్లాడుతూ ఏదైనా టికెట్ పై పోరిక శ్యామల్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తానంటే మా



మద్దతు తనకే ప్రకటించి మా పార్టీ నుండి అభ్యర్థిని ఎన్నికల బరిలో నిలుపమన్నారు.ఏఐకేఎస్ రైతు కూలీ సంఘం నాయకులు ప్రసాదన్న మాట్లాడుతూ 1985 నుండి ఐలాపురం, కాటాపురం,తుపాకుల గూడెం ఏజెన్సీ ప్రాంత పాఠశాలల్లో శ్యామల నాయక్ వార్డెన్గా పనిచేయుచు మారుమూల ప్రాంత ప్రజలకు సెలవు దినాలలో తన కళలు ప్రదర్శించి ప్రజల్లో చైతన్యం తెచ్చేవాడనీ కోలుకోవాలన్నారు. మిత్రగణం శ్యామల నాయక్ కళల గూర్చి మాట్లాడుతూ త్వరగా కోలుకొని మళ్లీ మా మధ్యకు నిస్వార్థ రాజకీయ నాయకుడై రావాలన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలు చింపిన గుర్తు తెలియని వ్యక్తులు



**శాయంపేట, సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** శాయంపేట మండలంలోని గోవిందాపూర్ స్టేజి వద్ద బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని మరియు గోవిందపూర్ దర్గా దగ్గర ఉన్న ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు శనివారం చింపి వేసినారు అని టిఆర్ఎస్ పార్టీ గోవిందపురం గ్రామ అధ్యక్షుడు నర్రరాజు, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసి శ్రావణ్ కుమార్ ఇట్టి విషయంపై శాయంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫ్లెక్సీ చింపిన గుర్తుతెలియని వ్యక్తులను పట్టుకొని వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరినామని తెలిపారు. గతంలో కూడా భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ప్రారంభించిన సిసి రోడ్డు శిలాఫలకాన్ని కూడా పగలగొట్టగా ఇట్టి విషయాన్ని అప్పుడు కంప్లైంట్ చేసినామని తెలిపారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 07 (జనంసాక్షి) :** భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో ఆదివారం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నారు. ముల్కనూర్ ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం ముల్కనూర్ గ్రామానికి చెందిన పల్లపు సాంబరాజు ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు. ఎస్ఐ తెలిపారు.ట్రాక్టర్ను స్వాధీనం చేసుకుని కేసు న మోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఎస్ఐ రాజు మాట్లాడుతూ అక్రమ రవాణాపై ఎవరైనా ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

## నేడు జరిగే కలెక్టరేట్ కార్యాలయం మహా ధర్నాను విజయవంతం చేయండి

- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాం రాంచందర్ మాదిగ పిలుపు

**టేకుమట్ల సెప్టెంబర్ 07 (జనంసాక్షి):** పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నేడు భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే చేయూత పెన్షన్ దారుల మహా ధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాం రాం చందర్ మాదిగ పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ, వికలాంగుల మండల అధ్యక్షులు అంబుల కుమారస్వామి యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ ఆధ్వర్యంలో మండలంలోని రామకిష్టాపూర్ ( వి )గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేయూత పెన్షన్ దారులలైన వికలాంగులకు 6000/ వృద్ధులు, వితంతువులకు, చేనేత, గీత కార్మికులకు 4000/- పెన్షన్ అమలు చేస్తామని హామీలు ఇచ్చి ఓట్లు వేసుకొని గద్దెనెక్కిన ప్రభుత్వం ఇప్పటివరకు ఆ హామీని అమలు పరచలేదని, నేడు జరిగే మహా ధర్నా కార్యక్ర మానికి అధికసంఖ్యలో పెన్షన్ లబ్ధిదారులు హాజరై విజవంతం చేయాలని కోరారు.

## జాతీయ మానవ హక్కుల మండల కమిటీ ఎన్నిక

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 7(జనంసాక్షి):** జాతీయ మానవ హక్కుల మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ ఆధ్వర్యంలో మండల మండల కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు.మండల అధ్యక్షులుగా మంద నరేష్, ఉపాధ్యక్షులుగా అలువాల కళ్యాణి , ప్రధాన కార్యదర్శిగా నూనె తిలక్, మండల అధికార ప్రతినిధిగా భూక్య రాజు,సోషల్ మీడియా ఇంచార్జీగా మొర్రి సంతోష్, కమిటీ సభ్యులుగా బాదావత్ చందర్, కె శివ, బాదావత్ సురేష్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నన్ను మండల అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, మండల కమిటీ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గణపతి లడ్డు వేలం రూ.32 వేల 116

- దక్కించుకున్న మైలారం గణేష్ దిలీప్ బ్రదర్స్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 7(జనంసాక్షి):** మండల కేంద్రంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద గణపతి లడ్డుకు వేలం నిర్వహించారు. వేలంలో మైలారం గణేష్ దిలీప్ బ్రదర్స్ పాల్గొని గణపతి లడ్డూను రూ.32 వేల 116కు దక్కించుకున్నారు. మూడు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం గణపతి లడ్డును దక్కించుకున్నట్లు గణేష్, దిలీప్ బ్రదర్స్ తెలిపారు.

## మహంకాళి యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 7(జనంసాక్షి):** వరంగల్ నగరంలో రంగసాయిపేట లోని మహంకాళి యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగినవి. అందులో భాగంగా ఆ గణనాథుని తొమ్మిది రోజులు పూజలు అందుకున్నటువంటి లడ్డు వేలం పాట వేయడం జరిగింది ఆ యొక్క లడ్డును రంగసాయిపేటకు చెందిన బలభద్ర దయాకర్ దివిజ దంపతులు ఒక లక్ష 16 వేల రూపాయలకు గెలుచుకోవడం జరిగింది. మరియు పది రూపాయల బిల్లలతో ఆ గణనాధునికి తయారు చేసినటువంటి హారాన్ని కోన్ రెడ్డి నవీన్ రెడ్డి గారు పదిహేను వేల రూపాయలకు వేలంపాటలో గెలుచుకోవడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో మహంకాళి యూత్ సభ్యులు కందగట్ల ప్రసాద్, కందగట్ల జీవన్, గీత కరుణాకర్ రెడ్డి బలబద్ర దయాకర్, చెట్టి ఈశ్వర్,అభిషేక్ రాజేష్ ఆవునూరి, రాము ఆవు నూరి, చాపల మనోహర్, దువ్వ గణేష్, శంకేసి వంశీ, శంకేషి వేణు, గుండు వంశీ తదితరులు గణపతి విసర్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 108 వాహనంలో ప్రసవం



**కొత్తగూడ సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని కోమట్ల గూడెం గ్రామానికి చెందిన సుంకరి మౌనిక పురిటి నొప్పులతో బాధపడుతూ రాత్రి రెండు గంటల సమయంలో నొప్పులు ఎక్కువ కావడంతో 108 వాహనానికి సమాచారం అందిం చడంతో వెంటనే సమాచారం అందుకున్న 108 సిబ్బంది సంఘటన స్థలా నికి చేరుకొని తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో వాహనంలోనే ఆడ బిడ్డకు జన్మనివ్వడం జరిగింది.తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నట్లు కు టుంబ సభ్యులు తెలిపారు.కొత్తగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అడ్మిట్ కావడం జరిగింది. ఈఎంటి మహేందర్లను అభినందనలు తెలిపారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**శాయంపేట, సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** శాయంపేట మండల కేంద్రం లోని 1999 -2000 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన తమ తోటి స్నేహితుడు బాసని చంద్రప్రకాష్ తల్లి బాసని అహల్య అనారోగ్య కారణాల వలన మృతి చెందగా తమ తోటి స్నేహితులు 11, 000/- రూపాయల ను ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందగట్ల సంతోష్ ,మార్త సుమన్, నల్లెల ఈదేందర్, పోలబోయిన రాజేందర్, మాదారపు సూర్యప్రకాష్, అంకుశావళి, మా ర్త శ్రీను ,నాలికె బిక్షపతి, బాసని భాస్కర్ పాల్గొన్నారు.